# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 14 సంచిక : 358 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 13-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## గ్లోబల్ సమ్మిట్

# ఓపెన్ డేకు భారీ స్పందన

- వేలసంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు
- సక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం పై సదస్సు




హైదరాబాద్,డిసెంబర్12 ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు మూడవ రోజు శుక్ర వారం నాడు వేలాది మందితో కిటకిటలాడింది. 'రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్' అనే అంశంపై ప్రారంభమైన సెషన్‌కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగ ంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలి యెన్స్ యొక్క ప్రాముఖ్యత,వ్యక్తిగత, వృత్తి పర ంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కో వడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, ఎఐ, ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్-మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి. సత్యనారాయణ, మాజీ చైర్మన్, మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, అవికా, కిషోర్ ఉప్పలపాటి,తదిత రులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు

వివరాలు2లో

## పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

- కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?


2

## హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

- సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ


2

## దేశంలో రెండుదశల్లో జన కుల గణన

- రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్




న్యూఢిల్లీ,డిసెంబర్12 : చారిత్రాత్మక జన గణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రి వర్గం ఏకంగా రూ. 11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదిం చింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిది నాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ. 240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

వివరాలు2లో


## కాంగ్రెస్ నేతల ఇలాఖాల్లో బిఆర్ఎస్ గెలుపు

- పలుచోట్ల స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులు


2

## భారత పౌరసత్వం వదులుకున్న 9లక్షల మంది

పార్లమెంటుకు వెల్లడించిన విదేశీ వ్యవహారల మంత్రి


2

## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది
- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



వివరాలు2లో

## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

- ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం
- జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ




హైదరాబాద్,డిసెంబర్12 ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది.

వివరాలు2లో

## రవీంద్రభారతి ప్రాంగణంలో ఎస్పీ బాలు విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హాజరు కానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి ప్రాంగణంలో దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 15న జరగనుంది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరు కానున్నారు.రవీంద్ర భారతి ప్రాంగణంలో బాలు విగ్రహం ఏర్పాటును కొందరు వ్యతిరేకించగా, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ వ్యతిరేకతను తప్పుబట్టారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా
- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు

ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు

- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్12 తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.



వివరాలు2లో

## పౌరసత్వానికి ముందే ఓటరుగా
# సోనియా దరఖాస్తు

న్యూఢిల్లీ,డిసెంబర్12( ఓటర్ల జాబితాలో పేరు చేర్చుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్ళముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తుకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది.సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్ట్రేరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధీ ఖండించారు. దీనికి ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

## కాంగ్రెస్ నేతల ఇలాఖాల్లో
# బిఆర్ఎస్ గెలుపు

హైదరాబాద్,డిసెంబర్12( వేలం పాటల ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం గులాబీ పార్టీ పలుస్థానాల్లో సత్తా చూపింది. హోరాహోరీగా సాగిన తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. గులాబీ సైన్యం పోటీచేసిన ప్రతి పంచాయతీలో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగింది. సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి పంచాయితీల సంఖ్య కొద్దిగా మెరుగ్గా ఉన్నట్టు కనిపించినా.. ఆ పార్టీకి గ్రామాల్లో 56శాతం వ్యతిరేక ఓట్లు పడ్డట్టు ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తున్నది. సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు. మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ బలపరిచిన 95 ఏండ్ల రామచంద్రారెడ్డి తిరుగులేని ఆధిక్యం కనబరిచారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేత మడకం జోగయ్య 84 ఓట్ల తేడాతో గెలిచారు. మంత్రి సీతక్క సొంత జిల్లా ములుగు మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకులమర్రి శ్రీలత 3,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 60 శాతంకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. జడ్చర్ల, భద్రాచలం, షాద్‌నగర్, మహబూబాబాద్, ఇంకా అనేక నియోజవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకోలేకపోయారు.తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 396 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 3,834 గ్రామ పంచాయతీలకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ ఏకగ్రీవం చేసుకున్న మేజర్ పంచాయతీలను వేలం పాటల ద్వారానే కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. గులాబీ పార్టీ 1,345 చోట్ల విజయం సాధించినట్టు వార్తలు అందాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు కేవలం 10ఓట్ల లోపు తేడాతో 50కి పైగా గ్రామాల్లో ఓటమి చవిచూసినట్టు తెలిసింది. 20 ఓట్ల తేడాతో ఓడిన గ్రామాలు 150కిపైగానే ఉన్నట్టు తెలుస్తున్నది. వచ్చే సాధారణ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్న బీజేపీ కేవలం 186 గ్రామ పంచాయతీలకే పరిమితమైంది. ఏ రాజకీయ పార్టీ మద్దతు లేకుండానే పోటీ చేసిన అభ్యర్థులు 524 పంచాయతీల్లో విజయం సాధించారు.

## పంచాయితీ ఫలితాలతో
# కాంగ్రెస్ పతనం

హైదరాబాద్,డిసెంబర్12 :పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డేకు భారీ స్పందన

### మొదటిపేజి తరువాయి

ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ రోజు కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు,1000 ప్రజలు పాల్గొన్నారు. కారణంగా, ఈ ప్యానెల్ చర్చ మొత్తం సమ్మిట్‌లో అత్యుత్తమమైన, అత్యంత ఇంటరాక్టివ్ మరియు విద్యార్థులకు ఎంతో ప్రేరణ నిచ్చిన సెషన్‌గా నిలిచింది.

# భారత పౌరసత్వం వదులుకున్న 9లక్షల మంది

న్యూఢిల్లీ,డిసెంబర్12 గత ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంటులో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విదేశీ పౌరసత్వాన్ని పొందుతున్న భారతీయుల సంఖ్య మరింత పెరిగిందని.. గడిచిన ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని కేంద్రమంత్రి కీర్తివర్ధన్ సింగ్ పేర్కొన్నారు.భారత పౌరసత్వం విషయంలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదులుకొనే వ్యక్తుల వార్షిక రికార్డులను ప్రభుత్వం భద్రపరుస్తోందని తెలిపారు. ఆ రికార్డుల ప్రకారం.. 2011-2019 మధ్య 11,89,194 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని తెలిపారు. గత 14 సంవత్సరాల్లో భారత్‌లోని 20 లక్షలకు పైగా ప్రజలు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నట్లు డేటా సూచిస్తోంది. దీంతో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తున్నట్లు విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల కోసం భారత్ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులై అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల బారిన పడుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇటీవల ఇటువంటి కేసులు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటిలో చాలావరకు సోషల్ మీడియాలో ఉద్యోగ ఆఫర్లను నమ్మడంతోనే మొదలవుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటివి నివారించడానికి సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ప్రకటనల ద్వారా విదేశాంగ శాఖ యువతకు అవగాహన కల్పిస్తోందన్నారు. నమోదు కాని ఏజెంట్లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2025 నాటికి 3,505 నమోదుకాని ఏజెంట్ల వివరాలను ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచామన్నారు.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

### - ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి
### - పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,డిసెంబర్12 : తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

హైదరాబాద్,డిసెంబర్12 నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే



క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.

## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం,
# వ్యవసాయాధారిత రంగాలు

### మొదటిపేజి తరువాయి

డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ంఎ టూల్స్?జ్గీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్చేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరపున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

### మొదటిపేజి తరువాయి

2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్‌ఆర్‌ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## తప్పుడు ఆరోపణలు చేస్తే
# కాళ్లు విరగ్గొడుతా

### మొదటిపేజి తరువాయి

అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

## కొత్తూరు సుబ్బరాయుని లో ఆర్.జే.సీ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక పూజలు

### ఆలయ ఈవో యం. రామక్రిష్ణ



పల్లె వెలుగు పాణ్యం
ప్రముఖ శైవ క్షేత్రమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, క్రిష్ణయ్య స్వామి, రోహిత్ శర్మ, సిబ్బంది ఆలయ సాంప్రదాయములు అయిన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి ప్రసాదం, స్వామివారి ప్రతిమను అందజేశారు. ఆలయ పరిసరములు అంతయు పరిశీలించి, రాబోవు తరాల భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూమి సేకరణ చేయాలని, చేయుటకు భక్తుల సహకారము తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శివాలయం నిర్మాణము, క్యూలైన్లు, షెడ్ల నిర్మాణము పనులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి మోహన్, ఇంజనీర్ రవి కిరణ్, ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, నందవరం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

### ఈ ఏడాది ఇప్పటివరకు 8,787 కేసులు నమోదు

### ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్: ఎస్పీ విక్రాంత్ పాటిల్





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. 2025 జనవరి నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,787 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్లే అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రోజూ క్రమం తప్పకుండా బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేయడమే కాకుండా, వారికి నెల రోజుల పాటు జైలు శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ ఆంక్షలని, ప్రజలు సహకరించాలని కోరారు.

# నగర నలుమూలల అభివృద్ధి





### నగరపాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్య స్థాయి సంఘ సమావేశంలో వివిధ తీర్మానాలు ఆమోదం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
కర్నూలు నగరాన్ని నలుమూలల అభివృద్ధికి కృషి చేస్తామని మేయర్ బి.వై.రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 16 అజెండా తీర్మానాలను ఆమోదించారు. అదేవిధంగా 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఆమోదం తెలిపారు. కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు నారాయణ రెడ్డి, మునెమ్మ, షేక్ అహ్మద్, వై.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ప్రజారోగ్య అధికారి శివనాగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని..**

1. చెత్త సేకరణకు 10 ట్రాక్టర్లను 2 నెలల పాటు కాంట్రాక్ట్ ప్రాతిపదికన తీసుకొనుటకు ఆమోదం తెలిపి, మిగిలిన వాటిలకు టెండర్ ప్రక్రియ ద్వారా పనులు కేటాయించాలని నిర్ణయించారు. 2. ప్రేమ్ నగర్-2 నందు పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 3. మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు మంజూరును ధృవీకరించారు. 4. ఎల్ఐసి కాలనీ పార్కు అభివృద్ధికి రూ.25 లక్షలు కేటాయింపును కేటాయించారు. 5. బిర్లా భవన్ పార్కు అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయింపును ధృవీకరించారు.
6. మద్దూర్ నగర్ పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 7. సి.క్యాంపు పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 8. స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ డీపీఆర్ టెండర్‌కు యస్‌జిజి ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ జారీ చేయుటకు ఆమోదం. 9. ప్రధానమంత్రి పర్యటనలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ సరఫరా చేసిన కాంట్రాక్టర్‌కు రూ.2.34 లక్షలూ మంజూరు చేశారు. 10. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రంలో నీటి శుద్ధి, క్లోరినేషన్ కోసం రూ.99.80 లక్షలు కేటాయించారు. 11. వీధి దీపాల అమరికకు అవసరమైన విడిభాగాల కొనుగోలుకు రూ.49.50 లక్షలు కేటాయించారు. 12. 489 మైక్రో ప్యాకెట్లకు పారిశుద్ధ్య సిబ్బంది నేమ్ బోర్డుల ఏర్పాటు కోసం రూ.2.44 లక్షలు కేటాయించారు.
13. ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు 50 వాకీటాకీలు కొనుగోలు చేయుటకు రూ.22 లక్షలు కేటాయించారు. 14. మెడికల్ కాలేజ్ గేట్ నం.3 నుండి గేట్ నం.4 వరకు రోడ్డు విస్తరణ కోసం బిటి రోడ్డు వేయుటను రూ.15 లక్షల కేటాయింపును కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని నిర్ణయించారు. 15. కెఎంసి ఫ్రైడ్ ప్లాజలోన షాప్ నం.12ను బోయా సేతురాం గంధర్వకు నెలసరి అద్దె రూ.7,080తో 5 సంవత్సరాలపాటు లీజుకి కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. 16. గుత్తి రోడ్ జంక్షన్‌లో పార్కింగ్ స్థలానికి గుడ్‌విల్ వేలం ద్వారా ఎంపికైన పాటాదారునికి 01.12.2025 నుండి 30.11.2026 వరకు టు వీలర్ రూ.5/-, ఫోర్ వీలర్ రూ.10/- వసూలు చేసే లీజు హక్కులను కేటాయించారు. 17. నగరంలోని మెయిన్ రోడ్లపై స్ట్రీట్ వెండింగ్ జోన్లు (గ్రీన్, అంబర్, రెడ్) ఏర్పాటు చేసేందుకు, జోనింగ్ మార్కింగ్ పనులకు రూ.23.50 లక్షల కేటాయింపుకు ఆమోదించారు. 18. పార్కుల నిర్వహణకు 32 మంది కార్మికులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 6 నెలల పాటు తీసుకొనుటకు రూ.49.98 లక్షలు కేటాయించారు. 19. 50వ వార్డు మౌలి మిస్కిన్ దుర్గ ముస్లిం స్మశాన వాటిక నందు రూ.23.50 లక్షలతో తాగునీటి వసతి, శాశ్వత నిర్మాణ పనులను చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. 20. 28వ వార్డు దూపాడు నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.9.20 లక్షలు కేటాయించారు.

## ధర్నా చౌక్‌లో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

### - పాల్గొన్న మంత్రి సత్యకుమార్, పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే గౌరు చరిత



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
నగరంలోని ధర్నా చౌక్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని విగ్రహావిష్కరణలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు వాజ్‌పేయి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డికి ఘన సన్మానం

**కాశి నాయన డిసెంబర్ 12 (పల్లె వెలుగు)**
బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి గారు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తరువాత డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారిని కూడా శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్త బాధ్యతలు స్వీకరించిన నాయకులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంగన్వాడి వర్కర్లకు 26,000 జీతం వెంటనే ఇవ్వాలి

## ఏఐటియుసి

**అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం.**

**నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన అంగనాల వర్కర్ల ధర్నాలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి వర్కర్లకు 26వేల రూపాయలు జీతాన్ని తక్షణమే అమలు చేయాలని, అన్ని యాప్లను ఒకే యాప్ కు చేర్చాలని, అంగన్వాడి వర్కర్లపై రాజకీయ అధికారుల వేధింపులు ఆపాలని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వామపక్ష కార్మిక సంఘాల రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు అంగన్వాడి వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.కోడూరు మండలం మాల మహానాడు ఉపాధ్యక్షులుగా చాటకొండు శ్రీనివాసుల నియామకం



**బి.కోడూరు, డిసెంబర్ 12( పల్లె వెలుగు)**

బి.కోడూరు మండలం మాల మహానాడు ఉపాధ్యక్షులుగా చాటకొండు శ్రీనివాసులను రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా మాల మహానాడు నాయకులు, యువత హర్షం వ్యక్తం చేశారు.మండలంలో సామాజిక న్యాయం, దళిత పప్లిమెంట్ లక్ష్యంగా మాల మహానాడు చేపట్టిన కార్యక్రమాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లడానికి శ్రీనివాసులు కట్టుబడి ఉన్నారు. పార్టీ సిద్ధాంతాలు సమానత్వం, సేవా భావం, హక్కుల కోసం పోరాటంఅనే మూలాలకు తన సేవలను అంకితం చేయనున్నట్టు ఆయన తెలిపారు. బికోడూరు మండలంలో దళిత యువత శక్తిని ఏకం చేసి, విద్య, ఉపాధి, అవగాహన కార్యక్రమాలు, సామాజిక హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించేందుకు మండల ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు కృషి చేయనున్నట్టు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఇంటికి, ప్రతి వాడకూ వెళ్లి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయనున్నట్టు స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం ద్వారా బీకోడూరులో మాల మహానాడు మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# నిలిచి పోయిన గృహాలపై హౌసింగ్ శాఖ నిర్లక్ష్యం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 12:** గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణం విషయంలో హౌసింగ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన గృహాలను పూర్తి చేసి 2029 నాటికి అందరికీ గృహాలు అన్న లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంజూరైన గృహాలకు ఆర్థిక వనరుల కారణంగా ఇల్లు కట్టుకోలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ప్రత్యేక గ్రాండట్ ను మంజూరు చేసింది. ఇందులో బండి ఆత్మకూరు మండలానికి 370 మంది లబ్ధిదారులకు అదనపు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 108 మంది బీసీలు కాగా 154 మంది ఎస్సీలుకాగా 29 మంది ఎస్టీలు ఉన్నారు. ఇందులో ఎస్సీ బీసీలకు 50 వేలు చొప్పున ఎస్టీలకు 70 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం అదనంగా నిధులను మంజూరు చేసింది. వచ్చే ఏడాది మార్చిలోగా ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గృహ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ హౌసింగ్ శాఖ అధికారులను గతంలోనే ఆదేశించారు. కలెక్టర్ ఆదేశించి తొమ్మిది నెలల కాలం పైబడినప్పటికీ గృహాలు ఏ స్థాయిలో ఉన్నాయన్న విషయంపై హౌసింగ్ శాఖకు చెందిన అధికారులు క్షేత్రస్థాయిలో ఏమాత్రం పరిశీలించడం లేదు. ప్రస్తుతం పాత ఇళ్ళను వదిలేసి కొత్తగా గృహ నిర్మాణాల కొరకు మంజూరు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించేందుకు హౌసింగ్ శాఖ కు చెందిన అధికారులు గ్రామాలు పట్టుకొని పాకులాడుతున్నారు. 15 రోజుల క్రితమే బండి ఆత్మకూరు మండలంలో పర్యటించిన హౌసింగ్ శాఖ పిడి శ్రీహరి పాత గృహాలను పూర్తిచేయడంలో హౌసింగ్ శాఖ అధికారులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అయినప్పటికీ మండల హౌసింగ్ శాఖకు చెందిన అధికారులలో ఏమాత్రం చలనం లేదు. పక్కా గృహాల మంజూరు లేవు, నిధులు లేవంటూ హౌసింగ్ శాఖకు చెందిన అధికారులు గత కొద్ది కాలం నుండి గోళ్లు గిల్లుకుంటూ కూర్చున్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు

## సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత




**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ కి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

# వంద వాహనాలతో కర్నూలు బిజెపి సమావేశానికి బయలుదేరిన ఆదోని ఎమ్మెల్యే



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 12**

కర్నూలు పట్టణములో ఈరోజు మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి నాయకత్వములో దాదాపు వంద వాహనాలతో బయలు దేరి వెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి భారతదేశానికి చేసిన సంస్కరణ వల్లనే భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయని, అలాగే కార్గిల్ యుద్ధ పాకిస్థాన్ పైన విజయం సాధించింది కూడా వాజ్ పాయి నాయకత్వములో జరిగిందని, అంతేకాకుండా భారతీయ రోజ్ గార్ యోజన పథకాన్ని తీసుకుని వచ్చి గ్రామీణాభివృద్ధి వృద్ధికి నిధులు కేటాయించి ప్రతి గ్రామములో సిమెంట్ రోడ్లు చేసేటటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినది కూడా మాజీ ప్రధాని వాజ్ పాయి వారేనని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేసారని అందుకే ఆయనకు భారతరత్న బిరుదును ఇచ్చి గౌరవించడం జరిగిందని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.కర్నూలు బయలుదేరి వెళ్ళిన వారిలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, ఆదోని కో కన్వీనర్ నాగరాజు గౌడ్, ఆదోని మండల అధ్యక్షుడు బడాయి పంపాపతి, కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, ఎవి సురేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, మహాదేవ, నాగార్జున, వేణుగోపాల్,ఉషారాజు,కపటి రాజు, బడాయి మధు,పూలరఘు, ముని స్వామి మొదలైన నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

# నాలుగున్నర గంటలకే మూతపడ్డ జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయం




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల జిల్లాలో, జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయం సాయంత్రం 4 గంటల నుండి 4:30 గంటల లోపలే కార్యాలయం మూతపడుతుందని పలువురు నుండి విమర్శలు వస్తున్నాయి. జిల్లా అధికారుల పర్యవేక్షణ కోపంతోనే జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు ఇష్టానుసారముగా కార్యాలయానికి రావడం పోవడం జరుగుతుందని పలువురు వాబోతున్నారు. కార్యాలయానికి మెడికల్ షాప్ యజమానులు ఎప్పుడు వచ్చినా అధికారి అందుబాటులో ఉండడం లేదని కార్యాలయంలో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ అధికారి లేదని చల్లని చావు కబుర్లు చెబుతాడని పలువురు వాపోతున్నారు. జిల్లా ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయంలో మెడికల్ షాప్ యజమానులకు అందుబాటులో లేకపోవడంతో యజమానులు చాలా ఇక్కడ గురవుతున్నారని, ఎప్పుడు వచ్చినా కర్నూలు వెళ్ళాడు అక్కడే వెళ్లాడు ఇక్కడ వెళ్ళాడు అనే సమాధానాలు చెప్పడమే తప్ప అధికారి అందుబాటులో ఉండడం లేదని పలువురు విమర్శించుకుంటున్నారు. జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయం ఉదయం 9:30 గంటల నుండి 10 గంటల లోపు తెరవవలసిన కార్యాలయం 11 గంటల నుండి 12:00 గంటల్లోపల కార్యాలయం తెరుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కర్నూలు కూడా నంద్యాల అధికారి ఇన్చార్జిగా ఉన్నారని అధికారి లేనప్పుడు కార్యాలయంలో సిబ్బంది కూడా ఉండడం లేదని కార్యాలయంలో సమన్వయం పాటించడమే లేదని పలువురి మెడికల్ షాప్ యజమానులు వాపోతున్నారు. కార్యాలయానికి అధికారితో పాటు కిందిస్థాయి సిబ్బంది కూడా ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు పోతున్నారు ఎవరికి కూడా అంతు పట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. జిల్లా ఔషధ నియంత్రణ కార్యాలయం రైల్వే స్టేషన్ రూట్ లో ఉండడంతో జిల్లా అధికారులకు కనిపించకపోవడంతో జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపము తోనే జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన కార్యదర్శి సిబ్బంది ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శించుకుంటారు. ఏదేమైనా జిల్లా అధికారుల స్పందించి నంద్యాల జిల్లాలో ఉన్న జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయం పై ప్రత్యేక నిఘా ఉంచి అధికారులు మెడికల్ షాప్ యజమానులకు అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని పలువురు వాపోతున్నారు.

# పత్తి కొనుగోలు నిబంధనలను సడలించాలి

## సి సి ఐ నిబంధనలను పూర్తిగా సడలించి పత్తిని కొనుగోలు చేయాలి

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 12**



ఈ దినం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఆదోనిలో జయంతి ఫ్యాక్టరీ లో సీసీఐ అధికారులు నాణ్యత పేరుతో పత్తిని కొనుగోలు చేయకుండా తిరిగి పంపడానికి నిరసనగా ధర్నా చేపట్టడం జరిగింది. రైతుల పట్ల సి సి ఐ అధికారి చాలా కఠినంగా వ్యవహరిస్తూ సీసీఐ నిబంధనల పేరుతో ప్రతిరోజు 10 టెంపుల్ వరకు పత్తిని కొనుగోలు చేయకుండా వెనక్కి పంపుతున్నారు. దీంతో రైతులు చేసేదేమీ లేక అనేక ఖర్చులు భరించి తమ గ్రామాలకు తీసుకొని వెళుతున్నారు. దీనికి నిరసనగా ఈరోజు జయంతి ఫ్యాక్టరీలో ధర్నా చేపట్టడం జరిగింది. తక్షణమే సీసీఐ అధికారిపై చర్య తీసుకోవాలని. ఫ్యాక్టరీ యజమాని స్వయంగా పరిశీలన చేసి సీసీఐ అధికారికి చెప్పి నాణ్యత లేదని పత్తిని వెనక పంపుతున్నాడు. మార్కెట్ యార్డ్ అధికారులు కానీ ఇతర అధికారులు కానీ పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ సిసిఐ అధికారి చెప్పిందే జరుగుతున్నది. తేమశాతం 9 ఉన్న 12 గా నమోదు చేసి రైతులను పలు ఇబ్బందులు పెడుతున్నారు. గుగ్గి, పసుపు రంగు నల్ల రంగు ఉందని చెప్పి 50 మందిలో పదిమందిని తిప్పి పంపుతున్నాడు. ఇప్పటికైనా పై అధికారులు తక్షణమే సిసిఐ అధికారిపై చర్యలు తీసుకోవాలని, సీసీఐ నిబంధనలు పూర్తిగా సడలించి పత్తినంత కొనుగోలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, రైతు సంఘం మండల నాయకులు హనుమంత రెడ్డి ధర్నాకు నాయకత్వం వహించారు.


## ఉపాధి యావరేజ్ వేజ్ రేట్‌ను అధిగమించి జిల్లా ర్యాంకును మెరుగుపర్చాలి

### పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను తక్షణమే అప్డేట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో



ఉపాధి హామీ పథకంలోని యావరేజ్ వేజ్ రేటును అధిగమించి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల పురోగతిపై ఎపిడిలు, ఎపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17, 18 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నందున, ఉపాధి హామీ బడ్జెట్‌కు సంబంధించిన పనులను వేగవంతం చేసి జిల్లాను మెరుగైన ర్యాంకులో నిలపాలని ఎపీడీలను ఆదేశించారు. లేబర్ బడ్జెట్ అమలులో డోన్, ప్యాపిలి, ఔక్, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు తక్కువ పురోగతి నమోదు చేశాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను వెంటనే అప్డేట్ చేసి సోమవారం నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. యావరేజ్ వేజ్ రేట్ విషయంలో కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ మండలాలు నిరుత్సాహకర ఫలితాలు సాధించాయని, సంబంధిత ఎపిడిలు ప్రత్యేక శ్రద్ధతో లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా క్యాటిల్ షేడ్స్, సోక్ పిట్స్, కంపోస్ట్ పెట్టెలు వంటి పనుల్లో వంద శాతం లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## నేడు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో బీసీ వాదం దళిత వాదం ప్రభలముగా చర్చ



పల్లె వెలుగు నంద్యాల బ్యూరో

నంద్యాల స్థానిక ఆత్మకూర్ బస్టాండ్ దగ్గర ఉన్న గోల్డెన్ బేకరీలో జరిగిన వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల అధ్యక్షులు అన్సర్ భాషా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కే ఎం కే సుభాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో బీసీ వాదం, దళితవాదం, ప్రభలంగా చర్చించబడుతుంది. బిసి వాదానికి జ్యోతిరావు పూలే ఆలోచన విధానం, దళితవాదానికి బిఆర్ అంబేద్కర్ ఆలోచన పునాదులుగా ఉన్నాయి. ఈ వాదాలు ఒక రాజకీయ సిద్ధాంతం గా కాక జీవన విధానం గా కూడా ప్రచారం చేయబడుతున్న ఒక సామాజిక రాజకీయ ఉద్యమ సంస్థ సమకాలీన రాజకీయ సిద్ధాంతాల పట్ల నిర్లక్ష్యం చేయడం ఆత్మహత్యతో సమానం అవుతుంది. ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఎంటెన్సీ రివిజన్) కేంద్ర ప్రభుత్వం అమలు చేయకూడదు అని విమర్శించారు. ప్రభుత్వం దివ్యాంగులకు రాజ్యాంగబద్ధమైన హక్కులను అమలు చేయాలి అలాగే దివ్యాంగులకు ఉద్యోగాలలో 4% రిజర్వేషన్ కేటాయించాలన్నారు. మన రాజ్యాంగం దివ్యాంగుల కోసం 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టం చేసింది, దివ్యాంగుల ఆర్థిక భద్రత ఆరోగ్య భద్రతలకు ఈ చట్టం గ్యారంటీ ఇస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రూపాలలో పేదరిక నిర్మూలన కోసం, మెరుగైన పౌష్టిక ఆహార భద్రత కోసం, మహిళా సాధికారత, బాలికల సంపూర్ణ రక్షణ కోసం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ కోసం, న్యాయం చట్టం అందరికి అందుబాటులో కి తేవడం కోసం రాజ్యాంగ పీఠికలో ప్రకటించుకున్న విలువలు హక్కుల భద్రత వాటి స్థాపన కోసం విలువలతో కూడిన రాజకీయాల కోసం వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా కట్టుబడి ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవ అధ్యక్షుడు అబులైస్, కాంగ్రెస్ సేవాదళ్ మస్తాన్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కడియం సాంబశివుడు, వెజిటబుల్ మార్కెట్ అర్షద్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం, జీవన్రాజు అడ్వకేట్, ప్రజాస్వామ్య పరిరక్షణ సాంస్కృత విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి, ఐక్యరాజ్యసమితి మహిళా మండలి సభ్యురాలు నీలిమ గారు, జమాతే ఇస్లామే హింద్ జక్రియ, జక్కివుల్ల, అల్లా బక్ష్, బషీర్, ఖాజా, అలీమ్ మొదలగువారు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైంది

### ప్రతి గ్రామంలో పదికి పైగానే బెల్ట్ షాపులు

### మహిళలు బయటకు రావలంటేనే భయపడుతున్నారు

### వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్







ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 12

వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ దంపతులు రాష్ట్ర నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారిలో రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మరియు మాజీ మంత్రి రోజమ్మ, మాజీ టీటీడీ బోర్డు ఛైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని మర్యాదపూర్వంగా కలవడం జరిగింది, అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ప్రతి వీధిలో ఎటు చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, కూటమి నాయకులు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకొని ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు సాయంత్రం ఏడు గంటలు దాటితే బయటకు రావడానికి భయపడుతున్నారని, గత ప్రభుత్వంలో గ్రామాల్లో మద్యం అమ్మాలంటే భయపడే వారని కేవలం నియోజకవర్గ మండల పరిధిలో మాత్రమే మద్యం అమ్మేవారని కానీ ఇప్పుడు గ్రామ గ్రామాన మద్యం షాపులు ఏర్పాటై ఈ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా చేసిందని వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా నాయకులందరూ కలసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, రాష్ట్రంలో ఏ మహిళకు ఇబ్బంది కలిగిన తాము సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, వైకాపా నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు రైతులకు ఆర్థిక సహకారం అందించాలి

### కేంద్రమీఅం-రాష్ట్ర పథకాల అమలుకు బ్యాంకర్లు చేయూతనివ్వాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



పల్లె వెలుగు నంద్యాల

జిల్లాలో రైతులు, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగే లబ్ధిదారులకు బ్యాంకులు మరింత ప్రోత్సాహకరంగా రుణాలు మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డి సి సి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డి ఎల్ ఆర్ సి) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆర్బీఐ ఎల్డిఓ నవీన్, నాబార్డ్ డిడిఎం కార్తీక్, డిసిసిబీ సీఈఓ రామాంజనేయులు, ఎల్డిఎం రవీంద్రకుమార్, లైన్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.15,120.09 కోట్ల రుణ లక్ష్యాలు నిర్దేశించబడగా, ఇప్పటి వరకు రూ.10,518.67 కోట్లు మాత్రమే సాధించారని మిగిలిన లక్ష్యాలను నిర్ణీత గడువులోనే పూర్తి చేసేందుకు బ్యాంకులు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ - ఆర్థిక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేందుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా పిఎం సూర్యఘర్ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 2,200 సౌర ఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రామాలవారీగా లక్ష్యాలు నిర్దేశించి, బ్యాంకులు రుణాలు అందిస్తే జిల్లాలో 100 శాతం ఇళ్లకు సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, తద్వారా గ్రామానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల వరకు ప్రోత్సాహకం అందించే అవకాశం ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నప్పటికీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ఎం ఎస్ ఎం ఈ, సిసిఆర్సి రుణాల మంజూరు విషయంలో పురోగతి తక్కువగా ఉందని కలెక్టర్ వివరించారు. విద్యా, హౌసింగ్ రుణాలపై కూడా బ్యాంకర్లు దృష్టి పెట్టాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, పెచ్చెరువు, బైర్లూటి, నాగలూటి, హటకేశ్వరం ప్రాంతాల చెంచు ప్రజలకు దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సహాయం అందించాలని బ్యాంకర్లను సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్స్ సేవ వంటి పథకాల్లో 1,74,257 మంది లబ్ధిదారులకు ఈ-కెవైసీ పూర్తి కాకపోవడం వల్ల నగదు జమ కాలేదని, ఇప్పటి వరకు 36,317 మంది మాత్రమే పూర్తిచేసామని, ఇంకా 1,37,940 మంది లబ్ధిదారుల ఈ-కెవైసీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వీటి పూర్తి చేయడంలో బ్యాంకులు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన గోదాములకు రహదారులు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, దీనిపై బ్యాంకర్లు పెట్టుబడులు, రుణ సదుపాయాల రూపంలో దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయం, పశు సంవర్ధక-మత్స్య రంగాల పెట్టుబడి ప్రణాళిక. ఖరీఫ్ 2026, రబీ 2026-27 పంటల ఎకరాకు ఆర్థిక ప్రమాణాలు, అలాగే పశుసంవర్ధక మరియు మత్స్య రంగాలకు సంబంధించిన తలసరి పెట్టుబడి 2026-27 ప్రణాళికలు సమావేశంలో ఖరారు చేశారు. నాబార్డ్ డిడిఎం కార్తీక్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చెందిన పోస్టర్లను బ్యాంకుల్లో ఏర్పాటు చేయడం ద్వారా అవగాహన పెరిగి, ఎక్కువమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందగలరని తెలిపారు. అలాగే ఎఫ్పిఓలకు రుణ సదుపాయాలు అందిస్తే పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అనంతరం నాబార్డు టర్మ్ రుణాలకు సంబంధించిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## వీ ఆర్ ఏ లను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే స్కేల్" ఇవ్వాలి

### ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్



బద్వేల్ డిసెంబర్ 12 (పల్లె వెలుగు)

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ల ను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే స్కేల్" వెంటనే ఇవ్వాలని ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఖాతరు చేయకపోవడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఏ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడ నగరం మంగళగిరి లోని సి సి ఎల్ ఏ. చీఫ్ కమిషర్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బద్వేలు తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ వెల్ఫేర్ %డ%సర్వీస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు రాగే గురవయ్య అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు... అనంతరం కరపత్రాలు విడుదల చేశారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్. చైన్ మెన్. ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30% నుండి 70% వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 8 సంవత్సరాలు గా 8 రూపాయలు కూడా వేతనం లో పెంపుదల లేదని కేవలం ? 10.500/- రూపాయలు వేతనం తో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16వ తేదీ మంగళగిరి లోని సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు... అనంతరం తాహాశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమరో మండలం ప్రధాన కార్యదర్శి మేడేపల్లి రాజేష్ కుమార్ . బత్తెన వెంకటరమణ. గూడూరు గుర్రప్ప. ఆనంగి వెంకటసుబ్బయ్య. మద్దెల సుబ్బయ్య. తదితరులు, పాల్గొన్నారు,

## కొత్తూరు సుబ్బరాయుని లో ఆర్.జే.సీ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక పూజలు

### ఆలయ ఈవో యం. రామక్రిష్ణ




**పల్లె వెలుగు పాణ్యం**

ప్రముఖ శైవ క్షేత్రమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, క్రిష్ణయ్య స్వామి, రోహిత్ శర్మ, సిబ్బంది ఆలయ సాంప్రదాయములు అయిన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి ప్రసాదం, స్వామివారి ప్రతిమను అందజేశారు. ఆలయ పరిసరములు అంతయు పరిశీలించి, రాబోవు తరాల భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూమి సేకరణ చేయాలని, చేయుటకు భక్తుల సహకారము తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శివాలయం నిర్మాణము, క్యూలైన్లు, షెడ్ల నిర్మాణము పనులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి మోహన్, ఇంజనీర్ రవి కిరణ్, ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, నందవరం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

### ఈ ఏడాది ఇప్పటివరకు 8,787 కేసులు నమోదు

### ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్: ఎస్పీ విక్రాంత్ పాటిల్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. 2025 జనవరి నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,787 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్లే అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రోజూ క్రమం తప్పకుండా బ్రీత్ అనలైజర్లతో తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేయడమే కాకుండా, వారికి నెల రోజుల పాటు జైలు శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ ఆంక్షలని, ప్రజలు సహకరించాలని కోరారు.

# నగర నలుమూలల అభివృద్ధి





## నగరపాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్య స్థాయి సంఘ సమావేశంలో వివిధ తీర్మానాలు ఆమోదం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరాన్ని నలుమూలల అభివృద్ధికి కృషి చేస్తామని మేయర్ బి.వై.రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 16 అజెండా తీర్మానాలను ఆమోదించారు. అదేవిధంగా 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఆమోదం తెలిపారు. కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు నారాయణ రెడ్డి, మునెమ్మ, షేక్ అహ్మద్, వై.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ప్రజారోగ్య అధికారి శివనాగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని..**

1. చెత్త సేకరణకు 10 ట్రాక్టర్లను 2 నెలల పాటు కాంట్రాక్ట్ ప్రాతిపదికన తీసుకొనుటకు ఆమోదం తెలిపి, మిగిలిన వాటిలకు టెండర్ ప్రక్రియ ద్వారా పనులు కేటాయించాలని నిర్ణయించారు. 2. ప్రేమ్ నగర్-2 నందు పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 3. మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు మంజూరును ధృవీకరించారు. 4. ఎల్ఐసి కాలనీ పార్కు అభివృద్ధికి రూ.25 లక్షలు కేటాయింపును కేటాయించారు. 5. బిర్లా భవన్ పార్కు అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయింపును ధృవీకరించారు.
6. మద్దూర్ నగర్ పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 7. సి.క్యాంపు పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు కేటాయింపును ధృవీకరించారు. 8. స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ డీపీఆర్ టెండర్‌కు యస్‌జిజి ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ జారీ చేయుటకు ఆమోదం. 9. ప్రధానమంత్రి పర్యటనలో పారిశుధ్య కార్మికులకు టిఫిన్ సరఫరా చేసిన కాంట్రాక్టర్‌కు రూ.2.34 లక్షలూ మంజూరు చేశారు. 10. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రంలో నీటి శుద్ధి, క్లోరినేషన్ కోసం రూ.99.80 లక్షలు కేటాయించారు. 11. వీధి దీపాల అమరికకు అవసరమైన విడిభాగాల కొనుగోలుకు రూ.49.50 లక్షలు కేటాయించారు. 12. 489 మైక్రో ప్యాకెట్లకు పారిశుధ్య సిబ్బంది నేమ్ బోర్డుల ఏర్పాటు కోసం రూ.2.44 లక్షలు కేటాయించారు.
13. ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు 50 వాకీటాకీలు కొనుగోలు చేయుటకు రూ.22 లక్షలు కేటాయించారు. 14. మెడికల్ కాలేజ్ గేట్ నం.3 నుండి గేట్ నం.4 వరకు రోడ్డు విస్తరణ కోసం బిటి రోడ్డు వేయుటను రూ.15 లక్షల కేటాయింపును కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని నిర్ణయించారు. 15. కెఎంసి ఫ్రైడ్ ప్లాజలోన షాప్ నం.12ను బోయా సేతురాం గంధర్వకు నెలసరి అద్దె రూ.7,080తో 5 సంవత్సరాలపాటు లీజుకి కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. 16. గుత్తి రోడ్ జంక్షన్‌లో పార్కింగ్ స్థలానికి గుడ్‌విల్ వేలం ద్వారా ఎంపికైన పాటాదారునికి 01.12.2025 నుండి 30.11.2026 వరకు టు వీలర్ రూ.5/- , ఫోర్ వీలర్ రూ.10/- వసూలు చేసే లీజు హక్కులను కేటాయించారు. 17. నగరంలోని మెయిన్ రోడ్లపై స్ట్రీట్ వెండింగ్ జోన్లు (గ్రీన్, అంబర్, రెడ్) ఏర్పాటు చేసేందుకు, జోనింగ్ మార్కింగ్ పనులకు రూ.23.50 లక్షల కేటాయింపుకు ఆమోదించారు. 18. పార్కుల నిర్వహణకు 32 మంది కార్మికులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 6 నెలల పాటు తీసుకొనుటకు రూ.49.98 లక్షలు కేటాయించారు. 19. 50వ వార్డు మౌలి మిస్కిన్ దుర్గ ముస్లిం స్మశాన వాటిక నందు రూ.23.50 లక్షలతో తాగునీటి వసతి, శాశ్వత నిర్మాణ పనులను చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. 20. 28వ వార్డు దూపాడు నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.9.20 లక్షలు కేటాయించారు.

# ధర్నా చౌక్‌లో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

### - పాల్గొన్న మంత్రి సత్యకుమార్, పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే గౌరు చరిత

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని ధర్నా చౌక్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని విగ్రహావిష్కరణలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు వాజ్‌పేయి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డికి ఘన సన్మానం

**కాశి నాయన డిసెంబర్ 12 (పల్లె వెలుగు)**

బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి గారు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తరువాత డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారిని కూడా శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్త బాధ్యతలు స్వీకరించిన నాయకులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.







# సెమి క్రిస్మస్ వేడుకకు మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కి ఆహ్వానం.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో డిసెంబర్ 22 వ తేదీ అనగా సోమవారం సాయంత్రం 6:00 గంటల నుండి 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు జరుగు గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలకు గౌరవనీయులైన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు మరియు వై.యస్.ఆర్ నగర్ మరియు నందమూరి నగర్ అభిశక్తుని పాస్టర్ అసోసియేషన్ సభ్యులు ఈరోజు నంద్యాలలోని వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. జిప్సీ మినిస్ట్రీస్ మరియు అభిశక్తిని పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అధ్యక్షతన జరిగే ఈ సెమీ క్రిస్మస్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, ఎన్ఎండి ఫిరోజ్ ని ఆహ్వానించడం జరిగిందని 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తెలియజేశారు.

# నొస్సం వారి పల్లె గ్రామంలో నువ్వు పంట పరిశీలన.

### నువ్వు పంటలో సస్య రక్షణ చర్యలు పాటించాలి అని తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు డిసెంబర్ 12 పల్లె వెలుగు**

ముద్దనూరు మండలంలోని నొస్సంవారిపల్లె గ్రామంలో (సామూహిక ప్రదర్శన క్షేత్రం) జాతీయ మిషన్ వంట నూనెలు మరియు పప్పు దినుసుల అభివృద్ధి పథకం క్రింద సాగు చేసిన నువ్వు పంట ను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నువ్వు పంటలో అక్కడక్కడ వెర్రి తెగులు ఆశించిన మొక్కలను పీకి వేసి,ఏరి వేసి కాల్చి వేయాలి అని తెలిపారు.అలాంటి లక్షణాలు కనిపించిన పొలంలో ఇమిడాక్లోప్రిడ్ 17.8 యస్ యల్ అనే మందును 0.4 యంయల్ మరియు 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి అన్నారు.అలాగే బూడిద తెగులు సోకిన పంట కు క్యాప్టన్ మరియు హెక్సాకొనజోల్ 2గ్రాములు అలాగే 13.0.45 అనే ఎరువును ఒక లీటర్ నీటికి10 గ్రాములు చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు.రైతులకు వేప నూనె విరివిగా ప్రతి సారి పిచికారి చేసుకుంటే మంచి ఫలితం వస్తుంది అన్నారు.అవసరం మేరకే సిపారస్ చేసిన మేరకే క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు జి.నాగమణి ,మరియు గ్రామ రైతులు వెంకట సుబ్బారెడ్డి,సుధాకర్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్ ధ్యేయం..

**భవిష్యత్ తరాలు బాగు పడాలంటే**
**" ఆదోని జిల్లా కావాలి**
**- ఆదోని జిల్లా ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యమ ఆగదు...**
**- ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్...**
**- మంత్రాలయంలో మొదట రోజు దీక్షలో కూర్చున్న సుంకేశ్వరీ గ్రామస్తులు...**




**( పల్లె వెలుగు న్యూస్ ) మంత్రాలయం డిసెంబర్ 12 :-** ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ పిలుపుమేరకు మంత్రాలయంలో మొదటి రోజు సుంకేశ్వరి గ్రామస్తులు బాల స్వామినాథం ఆధ్వర్యంలో శుక్రవారం 20 మంది నిరాహార దీక్షలో కూర్చోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాయలసీమ సాధన సమితి వేదిక అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, వైఎన్ రెడ్డి, పట్నం రాముడు, సుధాకర్ బిఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా సాధన సమితి అధ్యక్షులు శేషాద్రి వీహెచ్పీఎస్ అధ్యక్షులు ఆర్ సత్యనారాయణ రెడ్డి, వీర ప్రతాపరెడ్డి, ఏపీసిఎల్సి జిల్లా ఉపాధ్యక్షులు కే గణేష్, ఎమ్మిగనూరు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, బేడ బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు దయ్యాల మహబూబ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదోని డివిజన్ పశ్చిమ ప్రాంతం వలసలు నివారణ, ప్రాజెక్టుల నిర్మాణం విద్యా, ఉపాధి అవకాశాలు, మెరుగైన వైద్యం, మెరుగైన రోడ్ల నిర్మాణం వంటివి ప్రజలకు అందుబాటులో రావాలంటే ఆదోని జిల్లా కావడంతోనే సాధ్యమని అన్నారు. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలన్నారు. ఆదోని అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడి ఉందని, చుట్టూ ప్రక్కల ఉన్న మండలాలు, గ్రామాల ప్రజలు వారి సమస్యల పరిస్కారం కొరకు ప్రస్తుత జిల్లా కేంద్రమైన కర్నూలు పట్టణానికి వెళ్ళడానికి ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా భవిష్యత్ తరాల బాగుకోసం ఆదోని జిల్లా కావాలన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి " ఆదోని" పట్టణం ను జిల్లాగా ప్రకటించాలని అన్నారు. ఈ దీక్షకు రాజకీయ, వామపక్ష పార్టీలు వివిధ సంఘ నాయకులు ప్రజలు అందరూ మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు మద్దతుగా మంత్రాలయం దళిత సంఘ నాయకులు కయ్యోను , సుందరం, యోబు నెపోలియన్, బీసీ నాయకులు బతకన్నా, ఆదోని జేఏసీ నాయకులు కామ్ల గణేష్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమన్న, ప్రభుదాసు,కుమార్, రాజు రాజేష్, లోకేష్,దేవా, చిన్న బాలస్వామి, ఆదామ్, కుమారస్వామి, నరసింహస్వామి, బీఎస్పీ కన్వీనర్ బోయ రవికుమార్, బీసీ సంఘ నాయకులు దేవేంద్ర, బోయ విజేయుడు, ఆటో యూనియన్ నాయకులు రాజు, బిఎస్ఎస్ నాయకులు ప్రసన్న, మాల మానాడు నాయకులు గడ్డం హుసేని మరియు తదితరలు పాల్గొని వారి సంపూర్ణ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు....










# రైతులకు శిక్షణ కార్యక్రమం

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 12

నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఉద్యాన శాఖ మరియు ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్ కార్యక్రమంలో బన వాసి కృషి విజ్ఞాన కె వి కె శాస్త్రవేత్త రాఘవేంద్ర హెచ్ ఓ శ్రీవాణి ఏవో రఘువీర్ కనక వీడు టిడిపి గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న గ్రామ రైతులతో మిరప పంటలో అలాగే పండ్ల తోటల్లో సమగ్ర సస్య రక్షణ చర్య పై రైతులకు ఏ విధంగా పిచికారి చేయాలి ఎలా పిచికారు చేసే ఆదాయం వస్తుందని రైతులకు చాలా చక్కగా రాఘవేంద్ర శిక్షణ కార్యక్రమంలో మరియు హెచ్ ఓ శ్రీవాణి చాలా పంట సమస్యలపై అవగాహన ఎలా ఉండాలని మాట్లాడారు అలాగే పొలాలకు వెళ్లి అధికారులు మిరప పంటలను పరీక్షించి చెప్పారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం చైర్మన్ మల్లికార్జున, డీలర్ తిమ్మప్ప , వెంకన్న డీలర్ మునుస్వామి, దుబ్బన్న ,మోజెస్, హనుమంతు పాల్గొన్నారు

# ఇంటర్నల్ స్క్వాడ్ బి 23.62 లక్షల విలువ చేసే ఎరువులు అమ్మకాలు నిలుపుదల

## సహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ విజయ మోహన్





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 12

ఎమ్మిగనూరు, ఎరువుల దుకాణం తనిఖీల్లో ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న కిసాన్ మాల్ 20.86 లక్షలు, శ్రీ మంజునాథ ట్రేడర్స్ 1.67 లక్షలు, మరియు మారుతీ ఫెర్టిలైజర్స్ 1.09 లక్షలు విలువలు చేసే ఎరువులు "ఓ" ఫామ్ ఇన్క్లూడింగ్ చేయకుండా బిజినెస్ చేస్తున్నారు కావున అమ్మకాలు నిలుపుదల చేయడ మయినది. ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు ,పత్తికొండ విజయ్ మోహన్ , సహాయ వ్యవసాయ సంచాలకులు , మహమ్మద్ ఖాద్రి , మండల వ్యవసాయ అధికారి, ఎం. శివశంకర్, ,వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు

# విద్యార్థి సంఘాలను అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం...

**జిల్లా విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తే కేసులు పెడతారా...**

**ప్రశ్నించం ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్క స్కూలు అయిన కడప జిల్లాలో చూపిస్తారా..**

**కడప జిల్లా విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు ఎంతవరకు న్యాయం...**



ప్రొద్దుటూరు డిసెంబర్ 12 పల్లె వెలుగు

కడప జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థి సంఘాల నాయకుల మీద అక్రమ కేసులు పెట్టారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గడ్డం నరసింహులు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏపీ ఎమ్మార్పీ ఎస్ కడప జిల్లా ఇన్చార్జి గడ్డం నరసింహులు, జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్, మాట్లాడుతూ, విద్యారంగా సమస్యల పైన విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాల పైన మాట్లాడిన విద్యార్థి నాయకులు కత్తి ఓబులేసు, అంకన్న, కొడవటి కంటే నాగరాజు, జయ రాములు అనే వారు వీరు ఇచ్చిన అర్జీ పైన జిల్లా విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఎన్నిసార్లు కంప్లైంట్ పెట్టిన వాటిపైన చర్యలు లేవని వీరు జిల్లా అధికారిని జిల్లా రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్ జె డి గారిని ప్రశ్నించినప్పటికీ వీరు సంబంధించిన సమాధానం చెప్పకుండా మేము చేసేది చేస్తాం మాకు ఎవరు మీరు చెప్పే దానికి మమ్మల్ని ఎవరు మీరు అడిగేదానికి మా పై అధికారులు మమ్మల్ని అడుగుతారు అనే ఉద్దేశంతో విద్యార్థి నాయకులతో అనడం సిగ్గుచేటు, భారత రాజ్యాంగం ప్రకారం ప్రశ్నించడం మాట్లాడే హక్కును కించపరిచే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఎక్కడైనా తప్పు జరుగుతూ ఉంటే ప్రశ్నిస్తారు ఎవరైనా దానికి మీరు సమాధానం చెప్పుకోవాలి కానీ ఈ విధంగా ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించినారు మమ్మల్ని తిట్టినారు మమ్మల్ని దుర్భాషలాడినారు అని చెప్పడం ఎంతవరకు సమంజసం, మీరు ఏం మాట్లాడకుంటే విద్యార్థి సంఘాలు ఎందుకు మాట్లాడుతారు,మరి కడప జిల్లా వ్యాప్తంగా ఒక్క కార్పొరేట్ ప్రవేట్ స్కూల్ అయినా ప్రభుత్వం నిబంధనలకు నడుస్తున్నాయా దీనికి సమాధానం చెప్పాల విద్యాశాఖ అధికారులు అని వారు విమర్శించారు, ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు రీజనల్ జాయింట్ డైరెక్టర్ గారు విద్యార్థి సంఘాలను గౌరవించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి తప్ప, వారిపై తప్పుడు కేసులు పెట్టి కటకటాల లేకి పంపించడం ఎంతవరకు సమంజసం అని వారు విమర్శించారు, మీరు ఎందుకు ప్రభుత్వ నిబంధన ప్రకారం పర్మిషన్ ఇవ్వడం లేదు, షాపింగ్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ రేకుల షెడ్లు సంసారం చేసే ఇండ్లలో స్కూల్స్ పెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు వీరి పై మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా, సమాధానం చెప్పాలి జిల్లా విద్యాశాఖ అధికారులు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టిన దానిని అధికారులు తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాం......

# తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి పర్యటన



సవాల్కి సిద్ధం న్యూస్.

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. రాష్ట్రపతి ఐదు రోజుల పర్యటనను దృష్టిలో పెట్టుకుని చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రపతి పర్యటన సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్.ఆదేశించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు మరియు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలీసు శాఖ భద్రతా,ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను సిద్ధం చేయాలని,అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు ఫైర్ టెండర్లు మరియు అన్ని రకాల అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ వైద్య బృందం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్లు భవనాల శాఖ అవసరమైన బారికేడ్లు,ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ%-%పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు.నిరంతర విద్యుత్ సరఫరా కోసం తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను తగ్గించేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని,అలాగే తేనెటీగలను నియంత్రించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.బిఈ సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హెూమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి.ఆనంద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్,ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్,పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డీజీపీలు మహేష్ భగవత్, జిహెచ్ఎంసికమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్,సమాచార%-పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ చి.ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# గోదావరి పుష్కరాలు 2027: తేదీలను అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

**2027 జూన్ 26న ప్రారంభమై జూలై 7న ముగింపు**

**మొత్తం 12 రోజుల పాటు పుష్కర మహోత్సవాలు**

**టీటీడీ ఆస్థాన సిద్ధాంతి సిఫార్సు మేరకు ప్రభుత్వ నిర్ణయం**

**అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ**

2027లో గోదావరి నది పుష్కరాల నిర్వహణకు సంబంధించిన తేదీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది. 2027 జూన్ 26న ప్రారంభమై 12 రోజులపాటు ఈ పుష్కరాలు కొనసాగి, జూలై 7న ముగుస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రెవెన్యూ (దేవాదాయ) శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ అందించిన పండితాభిప్రాయం ఆధారంగా ప్రభుత్వం ఈ తేదీలను ఖరారు చేసింది. టీటీడీ సిద్ధాంతి సిఫార్సులను దేవాదాయ శాఖ కమిషనర్ ప్రభుత్వానికి నివేదించగా, ప్రభుత్వం వాటిని ఆమోదించి తుది నిర్ణయం తీసుకుంది.
ఈ తేదీలను ఖరారు చేస్తూ ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రత్యేక నోటిఫికేషన్ కూడా జారీ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పుష్కరాలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉన్నప్పటికీ, ఏర్పాట్లకు వీలుగా ప్రభుత్వం ముందుగానే తేదీలను ప్రకటించడం గమనార్హం. ఈ ప్రకటనతో పుష్కర పనులకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసేందుకు అధికారులకు మార్గం సుగమమైంది.

# శ్రీకాకుళం వాసిగా ఎంతో గర్వించదగ్గ క్షణం ఇది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**పొందూరు ఖాదీకి ప్రతిష్ఠాత్మక జీఐ ట్యాగ్ గుర్తింపు**

**శ్రీకాకుళం వారసత్వానికి లభించిన గౌరవమన్న కేంద్రమంత్రి**

**ఏళ్ల నిరీక్షణ, అవిశ్రాంత కృషి ఫలించిందని హర్షం**

**నేత కార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందని ఆశాభావం**



శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత పొందూరు ఖాదీకి ప్రతిష్ఠాత్మక భౌగోళిక సూచిక (జీఐ ట్యాగ్) లభించింది. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఒక శ్రీకాకుళం వాసిగా గర్విస్తున్నానని పేర్కొన్నారు. "శ్రీకాకుళం వాసి గా నాకు ఎంతో గర్వించదగ్గ క్షణం ఇది. ఎన్నో సంవత్సరాల నిరీక్షణ అవిశ్రాంత కృషి, లెక్కలేనన్ని సమావేశాలు, డాక్యుమెంటేషన్, ఫాలోఅప్‌ల తర్వాత, పొందూరు ఖాదీకి ప్రతిష్ఠాత్మకమైన జీఐ ట్యాగ్ లభించడం నాకు ఎంతో అనందంగా ఉంది. ఇది కేవలం ఒక వస్త్రానికి వచ్చిన గుర్తింపు మాత్రమే కాదు... శ్రీకాకుళం చేనేత కార్మికుల వారసత్వానికి లభించిన గౌరవం. మన శ్రీకాకుళం గర్వం ఇప్పుడు నేడు దేశానికే గర్వకారణం. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించిన, మహాత్మా గాంధీ గారికి ప్రియమైన పొందూరు ఖాదీ ప్రతి నూలు పోగులో తరాల చరిత్రను మోస్తుంది. ఎన్నో కష్టాలు వచ్చినా మన నేత కార్మికులు తమ కళను వదల్లేదు. వారి ఓర్పు, నైపుణ్యం, నమ్మకం ఈ సంప్రదాయాన్ని సజీవంగా ఉంచాయి. వారి చేతులు కేవలం వస్త్రాన్ని మాత్రమే కాదు ఒక గుర్తింపును నేసాయి. ఈ జీఐ ట్యాగ్ సాధనలో అండగా నిలిచిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. తరతరాలుగా ఈ కళను కాపాడిన మన నేత కార్మికులకు ఈ గౌరవం అంకితం. ఈ జీఐ ట్యాగ్ వారి గుర్తింపును మరింత బలోపేతం చేస్తుంది, వారి జీవనోపాధిని మెరుగుపరుస్తుంది, పొందూరు ఖాదీకి ప్రపంచ స్థాయిలో కొత్త వైభవం తెస్తుంది" అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మాచర్ల ప్రభుత్వ వైద్యశాల నందు జరిగిన సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవం

**...ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్**





ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి డిసెంబర్ 12: సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా,మాచర్ల ప్రభుత్వ వైద్యశాల నందు మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ...ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది. ప్రజలకు ఆరోగ్య సేవలను చౌకగా సకాలంలో అందించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా ఒక తీర్మానం చేయడం జరిగింది. ఆ తీర్మానం చేసినటువంటి డిసెంబర్ 12న ప్రతి సంవత్సరం సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుంది.కాబట్టి వైద్యులు,ప్రజల ఆర్థిక స్థితిగతులను గమనించి వారికి సాధ్యమైనంత వరకు వైద్య వైద్య సేవలు అందించవలసిన బాధ్యత డాక్టర్ల పై ఉందన్నారు. డాక్టర్లు ఈ సామాజిక బాధ్యతను శ్రద్ధతో నిర్వర్తించి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకురావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ... సమాజంలో పేద, బడుగు,బలహీన వర్గాలకు వర్తమాన కాలంలో వైద్యం చాలా ఖరీదు అంశంగా మారిందని, కాబట్టి డాక్టర్లు తమ సేవలను పేద,బడుగు, బలహీన వర్గాల వారికి నిత్యం అందుబాటులో ఉంచి వైద్యో నారాయణ హరి నానుడిని నిజం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యుడు కె.పి.చారి,మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.రమేష్ బాబు,కార్యదర్శి పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# నాడు దావోస్ లో ఏం జరిగిందో చెప్పిన మంత్రి నారా లోకేశ్

**విశాఖలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన**

**ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించామని వెల్లడించిన మంత్రి లోకేష్**

**దావోస్‌లో తన పుట్టినరోజున ఒప్పందానికి బీజం పడిందని వెల్లడి**

**ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఇదే నిదర్శనమని వ్యాఖ్య**

**చంద్రబాబు నాయకత్వ పటిమ వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం**




ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలో కొత్త శకం మొదలైంది. అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం కాగ్నిజెంట్, విశాఖపట్నంలో తన శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మధురవాడ ఐటీ సెజ్‌లో శుక్రవారం జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖకు కాగ్నిజెంట్ రావడం ఒక చారిత్రక మైలురాయి అని, నగరాన్ని రాష్ట్రానికి ఆర్థిక పవర్‌హౌస్‌గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది మరింత బలాన్నిస్తుందని అన్నారు. ఈ ఒప్పందం వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను ఆయన సభతో పంచుకున్నారు.
"ఈ ఒప్పందం వెనుక ఓ కథ ఉంది. నా పుట్టినరోజైన జనవరి 23న దావోస్‌లో ఈ ప్రయాణం మొదలైంది. నేను కాగ్నిజెంట్ ప్రతినిధి రవి గారిని కలిసినప్పుడు, ఆయన ఎన్నో ప్రశ్నలు అడిగారు. అన్నింటికీ ఓపికగా సమాధానమిచ్చాను. ముఖ్యమంత్రి గారి అనుమతితో ఎకరా భూమిని కేవలం 99 పైసలకే కేటాయిస్తామని చెప్పాను. నా మాటలకు రవి గారు ఆశ్చర్యపోయారు. ఇది నిజంగా సాధ్యమేనా అని అడిగారు. ఇదే విషయం సీఎం గారితో చర్చిస్తే.. 99 పైసలకే భూమి ఇస్తే పరిశ్రమలు వస్తాయా అని ఆయన ప్రశ్నించారు. అవకాశం ఇస్తే విశాఖలో చరిత్ర సృష్టిస్తానని నేను బదులిచ్చాను. ఆ నమ్మకంతోనే ఈ రోజు కాగ్నిజెంట్ విశాఖకు వచ్చింది" అని లోకేశ్ వివరించారు.ప్రభుత్వ పనితీరు గురించి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి 11 నెలల సమయం అంటే చాలా ఎక్కువ. ఆయన ప్రతీదీ రియల్ టైమ్‌లో జరగాలని ఆశిస్తారు. ఆయన కేబినెట్‌లోని మంత్రులందరికీ రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఇచ్చారు. అందరూ 1995 నాటి యుగం గురించి మాట్లాడుతున్నారు, కానీ ఇప్పుడు 2024 యుగం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగువారిని గర్వపడేలా చేస్తాం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.
"చాలా రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడతాయి. కానీ ఆంధ్రప్రదేశ్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' గురించి మాట్లాడుతోంది. ఇక్కడ నిర్ణయాలు ఫైళ్లలో ఆగిపోవు, ఇలాంటి శంకుస్థాపనలుగా రూపాంతరం చెందుతాయి. మేము రెడ్ టేప్‌ను రెడ్ కార్పెట్‌గా మార్చేశాం. అందుకు కాగ్నిజెంట్ రాకే ప్రత్యక్ష ఉదాహరణ" అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టమని, ఆయన పెద్ద కలలు కంటారని, రాష్ట్రాన్ని అంతకంటే ఉన్నత శిఖరాలకు తీసుకెళతామని లోకేశ్ తెలిపారు. కాగ్నిజెంట్ విశాఖను ఎంచుకోవడం ప్రభుత్వ పాలనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.














# అడుగడుగునా.. నిఘా!

## మెస్సీ మ్యాచ్

- నాలుగు సెక్టార్లుగా ఉప్పల్ స్టేడియం
- స్టేడియం పరిసరాల్లో ప్రత్యేక బందోబస్తు
- రెండు వేల మంది పోలీసుల మోహరింపు
- ప్రముఖుల రాకతో పెరిగిన ప్రాధాన్యం
- ఫుట్‌బాల్ ఆడనున్న రేవంత్, మెస్సీ
- ట్రాఫిక్ మళ్లింపులపై అప్రమత్తత

ఫుట్‌బాల్ అభిమానులకు ఈ నెల 13న (రేపు) పండగే పండగ. ఎందుకంటే ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్‌లో మ్యాచ్ ఆడబోతున్నారు. దీనికి ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. అయితే.. మెస్సీ పాల్గొనే మ్యాచ్‌లో భద్రతాపరమైన లోపాలకు అవకాశం లేకుండా తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి చర్యలు చేపట్టారు. క్రీడాకారుడు లియోనల్ మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇమేజ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మ్యాచ్‌లో పాల్గొంటున్న దృష్ట్యా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను డీజీపీ పర్యవేక్షించారు. ప్రేక్షకులు ఎలాంటి నిబంధనలు పాటించాలి, భద్రతా నియమాల గురించి మెట్రోరైళ్లు, ప్రధాన కూడళ్లలో బోర్డులతో ప్రచారం చేయాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ముందే ప్రచారం చేయాలన్నారు.

### నాలుగు సెక్టార్లుగా స్టేడియం విభజన..

23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్టేడియాన్ని భద్రతా అవసరాల రీత్యా నాలుగు సెక్టార్లుగా విభజించామని డీజీపీ చెప్పారు. 39 వేల మంది సామర్థ్యానికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, చారుసిన్హా, విజయ్‌కుమార్, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, అగ్నిమాపక విభాగం డీజీ విక్రమ్‌సింగ్‌మాన్, హైదరాబాద్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, జీహెచ్ఎంసీ విద్యుత్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

### 2వేల మంది పోలీసులతో బందోబస్తు..

ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ పోలీసులు సుమారు 2 వేల మందితో బందోబస్తును ఏర్పాట్లు చేస్తున్నారు. వీరికి అదనంగా స్టేడియం లోపల 1000 మంది వలంటీర్లు విధుల్లో ఉండనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఖరారు అయ్యాయి. ఈనెల 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్యాలెస్ పరిసరాలను పోలీసులు పరిశీలించారు. ప్యాలెస్‌కు రాకపోకలు సాగించే మార్గాలు, అక్రమంగా వచ్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను పోలీసులు గుర్తిస్తున్నారు.

### టికెట్, పాస్‌లు ఉంటేనే రండి..

ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్‌లు, పాస్‌లు ఉన్నవారు మాత్రమే స్టేడియం దగ్గరకు రావాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమన్నారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని తెలిపారు. మ్యాచ్‌కు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు.

### ప్రముఖుల రాక నేపథ్యంలో..

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు ఈ మ్యాచ్‌లో పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి బయలుదేరి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో పాల్గొననున్నారు.



# రిటైర్మెంట్‌పై యు టర్న్

- మళ్లీ రింగ్‌లోకి వినేష్ పొగట్
- 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా అడుగులు
- ఇన్ స్టాలో ఉద్వేగ పోస్ట్ పెట్టిన రెజ్లర్

ప్రముఖ భారత రెజ్లర్ వినేష్ పొగట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు శుక్రవారం ఎక్స్‌లో పేర్కొంది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు వెళ్లకుండా అనర్హులిగా ప్రకటించారు. అంతేకాకుండా రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీంతో మనస్తాపం చెంది రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. అనంతరం రాజకీయాల్లోకి ప్రవేశించి హర్యానా నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక జులైలో ఒక మగబిడ్డకు కూడా జన్మనిచ్చింది. మళ్లీ ఇన్ని రోజుల తర్వాత రిటైర్మెంట్ వెనక్కి తీసుకుని.. 2028లో జరిగే ఒలింపిక్స్‌లో పాల్గొంటున్నట్లు ప్రకటించింది. దాదాపు 18 నెలల విరామం తర్వాత కెరీర్‌పై దృష్టి పెట్టినట్లుగా ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ పెట్టింది. పునరాగమనం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. లాస్ ఏంజిల్స్‌లో పతకం సాధించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# వైభవ్ సూర్యవంశీ ధనాధన్ ఇన్నింగ్స్

- కేవలం 95 బంతులలో 171 పరుగులు
- ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 14 సిక్సర్లు
- యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసం
- ప్రపంచ రికార్డ్ సాధించినా.. అంతలోనే బ్రేక్
- ఆసియా కప్ లీగ్ మ్యాచ్ మెన్ బ్లూ భారీ స్కోర్



భారత యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ యూఏఈతో జరిగిన ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో సంచలనం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ 95 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్సర్ల సాయంతో ఏకంగా 171 పరుగులు చేశాడు. దుబాయ్ వేదికగా శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీని కొద్దిలో కోల్పోయినప్పటికీ.. వైభవ్ ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో 17 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి చరిత్ర సృష్టించాడు. భారత్ ఇన్నింగ్స్‌లోని 33వ ఓవర్‌లో ఉదిశ్ సూరి బౌలింగ్‌లో ఔటయ్యే సమయానికి వైభవ్ తన పనిని పూర్తి చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో భారత్ తన నిర్ధారిత 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 433 పరుగులు చేసింది.

### సిక్సర్ల రికార్డు బ్రేక్

అండర్19 వన్డే మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. 2008లో నమీబియాపై ఆస్ట్రేలియాకు చెందిన మైకేల్ హిల్ 12 సిక్సర్లతో 124 పరుగులు చేసి నెలకొల్పిన 17 ఏళ్ల రికార్డును వైభవ్ సూర్యవంశీ బద్దలు కొట్టాడు. యూఏఈపై వైభవ్ 14 సిక్సర్లు కొట్టి కొత్త ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఇది ఇండియన్ బ్యాటర్లలో అత్యధిక సిక్సర్ల రికార్డు కూడా.

### అంబటి రాయుడు రికార్డుకు 6 పరుగుల తేడా

అండర్19 వన్డే మ్యాచ్‌లలో భారతీయ బ్యాటర్ చేసిన అత్యధిక స్కోరు రికార్డును వైభవ్ సూర్యవంశీ కొద్దిలో కోల్పోయాడు. 2002లో ఇంగ్లాండ్‌పై అంబటి రాయుడు 177 పరుగులు (114 బంతులు) చేసి ఈ రికార్డును ఇప్పటికీ పదిలంగా ఉంచాడు. వైభవ్ కేవలం 6 పరుగుల తేడాతో రాయుడు రికార్డును అధిగమించలేకపోయాడు. అయితే వైభవ్ సూర్యవంశీ అండర్19 ఆసియా కప్‌లో అత్యధిక స్కోరు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఉన్ముక్త్ చంద్ (2012), అర్జున్ ఆజాద్ (2019) పాకిస్తాన్‌పై 121 చొప్పున పరుగులు చేశారు.

### కొద్దిసేపట్లోనే మరొక రికార్డు బ్రేక్

వైభవ్ సూర్యవంశీ అండర్19 ఆసియా కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాటర్‌గా నిలిచినప్పటికీ, దురదృష్టవశాత్తు కొద్దిసేపటికే అతని రికార్డును పాకిస్తాన్ ఆటగాడు సమీర్ మిన్హాస్ బద్దలు కొట్టాడు. మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో సమీర్ మిన్హాస్ 177 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో వైభవ్ రికార్డును అధిగమించాడు. ఈ టోర్నమెంట్‌లో యువ ఆటగాళ్ల విధ్వంసం ఏ స్థాయిలో ఉందో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ రాబోయే అండర్19 ప్రపంచ కప్ కోసం బలమైన సంకేతాలు పంపాడు

# భూ వివాదాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలి

... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
సమస్యల పరిష్కారం లో అధికారులు వేగం, ఖచ్చితత్వం పాటించాలి
ప్రభుత్వ యంత్రాంగం పై విశ్వాసం పెంచే విధంగా పని చేయండి
ఐపిఎస్ ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతిభద్రతలు, భూ భారతి చట్టం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం**

భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. అవగాహన కార్యక్రమం అనంతరం "ప్రశ్నలు %-% సమాధానాలు" సెషన్ నిర్వహించగా, శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షేత్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసులు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, కలెక్టర్ వాటికి సమాధానాలు ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ లో పని చేయడానికి ఎంపికైన ఐపీఎస్ అధికారులకు కలెక్టర్ ముందుగా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీసు అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని, అర్బన్ ప్రాంతాలలో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగడం పరిపాటి అవుతుందని అన్నారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస అవగాహన పోలీసు అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.
చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల విలువలు చాలా పెరిగాయని, దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలు అవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీసు అధికారులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని, ప్రతి స్థాయి లో పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయని అన్నారు.
ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహ్రా, రాహూల్, అయేషా ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరణ

**భద్రాచలం**

ఈనెల 29 మరియు 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి మరియు ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోడివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రెండవ విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.

జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొదటి విడత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడతలో ఎటువంటి లోపాలకు తావులేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని నిర్ణీత ప్రకారం పోలింగ్ కేంద్రాలకు సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, ఏదైనా ఆలస్యం చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వకూడదని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించే విధంగా అమర్చాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తరలించేందుకు అవసరమైన వాహనాలు ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్‌మ్యాప్ ప్రకారం తరలించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాధపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూజిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, రెండవ విడత ఎన్నికలు పూర్తి శాంతి భద్రతల మధ్య జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ ముగిశాక కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.






# మల్లీశ్వరి 2.0కి క్లాప్

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 .టైటిల్‌ని బట్టే ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని కన్ఫమ్ అయింది. ఇద్దరి కాంబినేషన్ లో ఇలాంటి సినిమానే ఉంటుందని ముందు నుంచి మీడియాలో కథనాలొస్తూనే ఉన్నాయి. ఇప్పుడవి నిజమయ్యాయి. ఫ్యామిలీ కథల్లో వెంకీ పాత్రలు ఎలా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. ఎంతో ఆహ్లాదంగా సరదాగా సాగిపోతుంటాయి. ఈ కాంబినేషన్ లో సీన్స్ ఎలా ఉంటాయి? డైలాగులు ఎలా ఉంటాయి? అన్నది `మల్లీశ్వరి`తో అందిరికీ తెలిసిందే. కాకపోతే ఆసినిమాకు త్రివిక్రమ్ రైటర్ గా మాత్రమే పని చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నారంటే? మల్లీశ్వరికీ సీక్వెల్‌లా? అన్న ప్రచారం కూడా తెరపైకి వచ్చింది. సీక్వెల్ కాకపోయినా? అలాంటి నేపథ్యమున్న కథతోనే సినిమా తీస్తారు? అని బలమైన నమ్మకం అభిమానుల్లో నెలకొంది.



# చిరునవ్వుతో గుండెకోత

## శారీలో అనుపమ షో

తన అందాలతో ఆకట్టుకునే అనుపమ పరమేశ్వరన్ ఇప్పుడు మరొకసారి చీరకట్టులో కనిపించి అభిమానులను సర్ ప్రైజ్ చేసింది. సిల్వర్ కలర్ వేవింగ్ శారీ ధరించిన అనుపమ పరమేశ్వరన్.. దానికి బోర్డర్‌లో బ్లూ కలర్ తో చాలా చక్కగా డిజైన్ చేశారు. ఇక ఈ బ్లూ కలర్ బోర్డర్ ను హైలెట్ చేస్తూ బ్లూ కలర్ కలంకారి స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించి తన మేకోవర్‌ను ఫుల్ ఫిల్ చేసింది అనుపమ పరమేశ్వరన్. తన ఉంగరాల జుట్టును ముడిపెట్టిన ఈమె చెవులకు పెద్ద జుంకాలు కూడా ధరించింది. ఇక మెడను బోసిగా ఉంచేసి తన మొత్తం మేకోవర్ తో ఫోటోషూట్ చేసి అభిమానుల ముందు ఉంచింది. ఇక ఈ ఫోటోలలో ఈమె ఇచ్చిన స్మైల్ అభిమానుల హృదయాలను తాకుతున్నాయి అనడంలో సందేహం లేదు. అలా చక్కటి చిరునవ్వుతో చీర కట్టులో కనిపించి అందరి దృష్టిని ఒక్కసారిగా ఆకట్టుకుంది అనుపమ పరమేశ్వరన్. ప్రస్తుతం అనుపమ ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

# సీబ్లూ డ్రస్‌లో ప్రగ్యా అదుర్స్

ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఆమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.



# సముద్ర తీరంలో అందాల విందు

- బికినీలో దివి ఫోటో షూట్

టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఫేమ్ తెచ్చుకున్న నటి దివి వాద్యకు సోషల్ మీడియా ద్వారా మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. 'బిగ్ బాస్' షోద్వారా ప్రేక్షకులకు మరింత దగ్గరైన దివి.. కొన్ని వీడియో సాంగ్స్, వెబ్ సిరీస్‌లో నటించింది. అయితే ఏవి కూడా అనుకున్న రేంజ్‌లో మాత్రం గుర్తింపు తీసుకురాలేదు. ఇటీవల లంబసింగి సినిమాలో హీరోయిన్‌గా మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే దివ్య ఫోటో షూట్‌లతోఅందాలఆరబోస్తున్నది. తాజాగా దివి నెట్టింట షేర్ చేసిన ఫొటోస్ వైరల్‌గా మారాయి. సముద్ర తీరంలో బికినీ వేసుకుని గ్లామర్ షోతో కనువిందు చేసింది. బికినీలో ఆమె ఫోజులు అందరినీ ఆకట్టుకున్నాయి. మ్యాచింగ్ ఈయరింగ్స్, కర్లీ హెయిర్ స్టైల్‌తో గ్లామర్‌కు మరో అర్థం చెప్పింది. ప్రస్తుతం దివి ఒక థ్రిల్లర్ సినిమాతో పాటు కొన్ని కొత్త వెబ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇటు తన ఫ్యాషన్,గ్లామర్..అటు నటన అన్నింటినీ సమపాళ్లలో మిక్స్ చేస్తూ... తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటోంది బ్యూటీ.





# మానుషి చిల్లర్ హాట్ షో

మిస్ వరల్డ్‌గా గెలిచిన తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న మానుషి చిల్లర్.. ఆ సమయంలో కొన్ని వ్యాపార ప్రకటనల్లో మాత్రమే పాల్గొంది. ఈ క్రమంలోనే గత ఏడాది అక్షయ్ కుమార్ హీరోగా నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్' అనే సినిమాతో ఆమె హీరోయిన్‌గా పరిచయం అయింది. ఈ చిత్రం ఫలితం పక్కన పెడితే ఇందులో మానుషి యాక్టింగ్, గ్యామర్ పరంగా ఆకట్టుకుంది. ఇక తెలుగులోనూ నటించింది.. ఓ వెబ్ సిరీస్‌లోనూ మానుషి నటించబోతుంది.ఒకవైపు కెరీర్‌ను సక్సెస్ ఫుల్‌గా నడుపుకుంటోన్న మాజీ మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ సోషల్ మీడియా ద్వారా నిత్యం ఫ్యాన్స్‌తో టచ్‌లోనే ఉంటోంది. ఇందులో భాగంగానే ఎప్పుడూ ఏదో ఒక అప్ డేట్ ఇస్తూ వస్తోంది. మరీ ముఖ్యంగా తనకు, తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాలను ఫాలోవర్లతో పంచుకుంటోంది. తద్వారా తన క్రేజ్‌ను మరింతగా పెంచుకుంటోంది. చాలా ఏళ్లుగా మానుషి చిల్లర్ సోషల్ మీడియాలో చేస్తోన్న హడావిడి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇందులో భాగంగానే తరచూ తన ఫొటోలు, వీడియోలు వదులుతుంది. వీటిలో ఎక్కువ శాతం అందాలు ఆరబోస్తూ దిగినవే ఉంటున్నాయి. మరీ ముఖ్యంగా క్లీవేజ్ షో చేసే ఫొటోలను కూడా మానుషి ఎక్కువగా షేర్ చేస్తుంటుంది. దీంతో తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉంటోంది.సోషల్ మీడియాలో భారీ స్థాయిలో హడావిడి చేస్తోన్న హీరోయిన్ మానుషి చిల్లర్.. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని హాట్ ఫొటోలను షేర్ చేసింది. తద్వారా మానుషి అందాలు నెటిజన్లకు ఓ రేంజ్‌లో కనువిందు చేస్తున్నాయి. ఫలితంగా ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com